www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక : 267 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 16 మంగళవారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 267 | Rangareddy | Editor : Yela.Purushotham | 16 Tuesday , December 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# ఆశీర్వదించండి... రాయపోల్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా







- నా బలం మీ నమ్మకం - నా లక్ష్యం మన ఊరి అభివృద్ధి
- పదవి కోసం కాదు.. ఊరి ప్రగతి కోసం వస్తున్న
- యువశక్తికి ఊపిరి - క్రీడా వసతుల కల్పనకు కృషి
- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి
- నిస్వార్ధంగా గ్రామ ప్రజలకు సేవలందించేందుకు కృషి
- ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి
- నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తా
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి
- రాయపోల్ గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అచ్చన మమత - శ్రీశైలం
- గ్రామంలో మద్దతు ధారులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 15 ( నగరనిజం ) : తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని రాయపోల్ గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అచ్చన మమత - శ్రీశైలం గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అచ్చన మమత - శ్రీశైలం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ.. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ... మండలంలోని రాయపోల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి, యువతను ప్రోత్సహిస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకురాలిగా సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రజాప్రతినిదుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని గ్రామ ప్రజలను వారు కోరారు. నిండూ మనస్సుతో, చల్లని దీవెనలతో ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో సర్పంచుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌గా ఆశీర్వదించండి... ఐదేండ్లు అండగా ఉంటా

- ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటుకు ధీటుగా తీర్చిధిద్దడమే తమ సంకల్పం
- గ్రామంలో విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యత
- యువతకు క్రీడా ప్రాంగణం, గ్రంథాలయ ఏర్పాటుకు కృషి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి
- నందివనపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాయికంటి విజయ్ కుమార్
- గ్రామంలో మద్దతు దారులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 15 ( నగరనిజం ) :** సర్పంచ్ గా గెలిచిన తరువాత ఐదేండ్లు అండగా ఉంటానని, ఓటర్లు ఆలోచించి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని నందివనపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాయికంటి విజయ్ కుమార్ అన్నారు. గెలిపిస్తే.. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దుతానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ప్రజలకు ఏ కష్టమున్న మీలో ఒకడిగా ముందుంటానని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో మద్దతు దారులతో కలిసి బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాయికంటి విజయ్ కుమార్ ఇంటింటికి తిరుగుతూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ.. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో మహిళలు, గ్రామస్తులు తమకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతున్నారని అన్నారు. గ్రామంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పక్షాన నిలబడి, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, కులాలకు, మతాలకు అతీతంగా కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజాప్రతినిదుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పేద ప్రజల సమస్యలను తీర్చడానికి ఎన్నికల్లో వచ్చానని, తనను గ్రామ ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తూ, ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతానన్నారు. ప్రజా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానన్నారు. ఊరికి ఏ సమస్య వచ్చినా ముందు ప్రశ్నించే గొంతుకగా నిలబడతానని స్పష్టం చేశారు. పనిచేసే ప్రజా నాయకుడికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. కావున గ్రామ ప్రజలంతా ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీ గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. నిండు మనస్సుతో, చల్లని దీవెనలతో ఆదరించి ఆశీర్వదించాలని నందివనపర్తి గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణలో ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్..?

**ఎల్‌బీ నగర్, డిసెంబర్ 15, (నగర నిజం):** తెలంగాణలో మరో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ ను ఈ నెల 23 లేదా 27 తేదీల్లో విడుదల చేయుటకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు అధికార వర్గాలు భావిస్తున్నాయి. గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్ ఎన్నికలు మెదటి విడత ఈనెల 11రెండో విడత14 న పూర్తయ్యాయి. మూడో విడత 17 న పూర్తి అవుతున్న సందర్బంగా సర్కార్ వాడి వేడిగా ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు భారీగా సన్నాహాలు మొదలు పెట్టినట్లు సమాచారం. 2026 జనవరి 26 రోజున గ్రామ మండల కేంద్రాల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ వార్డు మెంబర్లతో పాటు ఎంపీటీసీ జడ్పిటిసి లు జాతీయ జెండా కార్యక్రమంలో పాల్గొనాలనే ఉద్దేశంతో ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం స్పీడ్ పెంచినట్లు సమాచారం.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల గుండె చప్పుడు

- మధుయాష్కి గౌడ్

**ఎల్‌బీ నగర్, డిసెంబర్ 15, (నగర నిజం):** బహుజనుల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ ఎంపీ, ఎల్‌బీ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ఎల్‌బీ నగర్ చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మధుయాష్కి గౌడ్, బహుజనుల కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం మన్సూరాబాద్ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెన్నగొని రవీందర్ గౌడ్, అంబాల మల్లేష్ గౌడ్, పల్లె గణేష్ గౌడ్, లక్ష్మీపతి గౌడ్, వెంకట్ రమణ, కిషోర్, సంతోష్, పాతూరి రాజేందర్ గౌడ్, రమేష్ గౌడ్, వెంకటస్వామి గౌడ్, సిద్ధగాని జగదీష్ గౌడ్, రమణ గౌడ్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, జానీబాయి, జహంగీర్ బాబు గౌడ్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



నగరనిజం



## శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ సీఐ సంజీవను కలిసిన కమ్యూనిస్టు నేతలు

- నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన సంజీవను ఘనంగా సన్మానించిన కామ్రేడ్లు



**రాజేంద్రనగర్,డిసెంబర్ 15 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా నియమితులైన సంజీవ ను పలువురు సీపీఐ జిల్లా, మండల నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సంజీవను సోమవారం నాడు సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర నేత పానుగంటి పర్వతాలు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రాగిరి, రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్, రైతు సంఘం నేత శివారెడ్డి, గీత వృత్తి సంఘం నాయకుడు ,యువనేత ప్రవీణ్ గౌడ్ తదితర నేతలు శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు సీఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన సంజీవను కాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ సంజీవ.... శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు.

## ' బైబిల్ మిషన్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు '



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 15 ( నగరనిజం ) :** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 4 వ వార్డు శ్రీనగర్ కాలనీలో బైబిల్ మిషన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచానికి యేసుక్రీస్తు శాంతిదూత అని అన్నారు. సమాజ శాంతి స్థాపన కోసం జన్మించిన మహనీయుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. యేసుక్రీస్తు బోధనలు లోకానికి ఆచరణీయం అని అన్నారు. క్రిస్మస్ వేడుకలతో ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని అన్నారు. మున్సిపాలిటీ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవ సోదరులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం చర్చి పాస్టర్స్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డిని, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో మాజీ కౌన్సిలర్ సిద్దేంకి కృష్ణారెడ్డి, పాస్టర్ రవి, మూర్తి, సంఘస్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ స్థానంపై తీగల శివ ముదిరాజ్ కన్ను...!



- సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న తీగల శివ ముదిరాజ్
- కొత్వాల్ గూడ కార్పొరేటర్ స్థానంపై కన్నేసిన తీగల శివ ముదిరాజ్





**రాజేంద్రనగర్,డిసెంబర్ 15 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న తీగల శివ ముదిరాజ్ శంషాబాద్ కార్పొరేటర్ స్థలంపై కన్నేశారా.....? రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో శంషాబాద్ లోని ఏదో ఒక స్థానం నుండి ఆయన ఎన్నికల బరిలో దిగాలని భావిస్తున్నారా....? అంటే అవుననే సమాధానం వస్తోంది. శంషాబాద్ మున్సిపాలిటీ గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం కావడంతో త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏదో ఒక స్థానం నుండి బరిలో దిగాలని తీగల శివ ముదిరాజ్ యోచిస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ మేరకు ఆయన అనుయాయులు ఇప్పటినుండే ఆయనపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని రాయల్ విల్లా కాలనీకి చెందిన తీగల శివ ముదిరాజ్ తరచూ సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. శంషాబాద్ లోని హుడా కాలనీ తదితర ప్రాంతాల్లో నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తూ ఆయన ప్రజలకు చేరువ కావడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. అయితే శంషాబాద్ మున్సిపాలిటీని ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడం, శంషాబాద్ లో రెండు కార్పొరేటర్ స్థానాలను ఏర్పాటు చేయడం చక చకా జరిగిపోయాయి. ఈ మేరకు శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో కలుపుతూ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం... కొత్వాల్ గూడ, శంషాబాద్ పేరుతో రెండు కార్పొరేటర్ స్థానాలను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న తీగల శివ ముదిరాజ్ ఇప్పుడు కార్పొరేటర్ ఎన్నికలపై దృష్టి సారించారు.సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న ఆయన రాజకీయ రంగం పై దృష్టి సారించారు.ఈ నేపథ్యంలోనే ఇప్పటికే శివ ముదిరాజ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని హస్తం గూటికి చేరిపోయారు.అయితే శంషాబాద్ మున్సిపాలిటీని ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేసిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగితే శంషాబాద్ పరిధిలోని ఏదో ఒక స్థానం నుండి కార్పొరేటర్ స్థానానికి బరిలో దిగాలని తీగల శివ ముదిరాజ్ యోచేస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ మేరకు ఆయన అనుయాయులు ఇప్పటికే శివ ముదిరాజ్ పై ఒత్తిడి ప్రారంభించినట్లు తెలుస్తోంది. తీగల శివ ముదిరాజ్ సైతం శంషాబాద్ లోని ఏదో ఒక స్థానం నుండి ఎన్నికల బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ మున్సిపాలిటీలో అప్పుడే జీహెచ్ఎంసీ ఎన్నికల వాతావరణం క్రమక్రమంగా వేడెక్కుతోంది.



## మద్దూర్ 2వ వార్డు సభ్యుడికి కేతావత్ దశరథ్ ఘన సన్మానం చేసిన తేజేశ్వర్ సత్యనారాయణ

**షాద్ నగర్, 15 డిసెంబర్ (నగర నిజం) :** మద్దూర్ మండల పరిధిలోని రెండో వార్డు నెంబర్ కేతవత్ దశరథ్ ను కొత్తూరు మున్సిపాలిటీ గ్రామానికి చెందిన జ్ఞానముని సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తేజేశ్వర్ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో వార్డు సభ్యుడిని సత్కరించారు. ప్రజాసేవలో కేతవత్ దశరథ్ చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఇలాంటి సేవలు మరింత కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎంపిటీసీ,జెడ్పీ ఎన్నికల్లో ఇదే జోరు కొనసాగించాలి



- రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్
- రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న అలీ కోల్ తండా సర్పంచ్ రవీందర్ నాయక్
- సర్పంచ్ గా విజయం సాధించిన రవీందర్ నాయక్ తో పాటు వార్డు సభ్యులను అభినందించిన నరేందర్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 15 (నగరనిజం ప్రతినిధి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని త్వరలో జరగనున్న ఎంపిటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో సైతం ఇదే జోరును కొనసాగించాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల పోరులో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకోవడం పట్ల నరేందర్ ఆనందం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని జూకల్ అలీ కోల్ తండా గ్రామపంచాయతీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారు రవీందర్ నాయక్ ఘనవిజయం సాధించి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ రవీందర్ నాయక్ తోపాటు వార్డు సభ్యులు, కాంగ్రెస్ నేతలు సోమవారం నాడు శంషాబాద్ పరిధిలోని సాతంరాయి వద్ద కాంగ్రెస్ రాష్ట్ర నేత జెల్లపల్లి నరేందర్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు నరేందర్ కు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు సర్పంచ్ రవీందర్ నాయక్. మరోవైపు పంచాయతీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి సర్పంచ్ గా ఎన్నికైన రవీందర్ నాయక్ తో పాటు ఇతర వార్డు సభ్యులను నరేందర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్.... గ్రామపంచాయతీ ఎన్నికల్లో సమిష్టి కృషితో విజయం సాధించిన కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచులతో పాటు వార్డు సభ్యులను అభినందించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపించడం అభినందనీయమన్నారు. మరోవైపు ప్రజల ఆదరాభిమానాలతో సర్పంచులుగా ఎన్నికైన కాంగ్రెస్ శ్రేణులు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.సర్పంచులకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని నరేందర్ భరోసా ఇచ్చారు. మరోవైపు త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగించి విజయం సాధించాలని నరేందర్ కాంగ్రెస్ సర్పంచులు, వార్డు సభ్యులకు పిలుపునిచ్చారు. సమిష్టిగా కృషి చేస్తే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని నరేందర్ విశ్వాసం ప్రకటించారు.



# మూడవ విడత ఎన్నికలను సమన్వయముతో నిర్వహించండి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 నగర నిజం:** మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లే మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలనీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ నెల 17 వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే పరిగి,కుల్కచర్ల, పూడూర్, చౌడాపూర్, దోమ, మండలాల్లోచేయాల్సిన ఏర్పాట్ల పైన అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి మండల స్పెషల్ అధికారులు, ఎం పి డి ఓ లు,తహసీల్దార్ లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాలునుండి మీటింగ్ ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో మెటీరియల్ పంపిణి ప్రణాళిక ప్రకారం సరిగ్గా జరగాలన్నారు. పి ఎస్ వారీగా మెటీరియల్ నెంబర్ ప్రకారం ఉండాలని, పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం, తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు.కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడే సిబ్బందిని ఏర్పాటుచేసుకోవాలన్నారు.ఉదయమే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకోవాలని, పోలింగ్ స్టేషన్ వారీగా మెటీరియల్ చెక్ చేసుకొని తీసుకోవాలని, మధ్యాహ్నం భోజనం అనంతరం పోలింగ్ స్టేషన్ లకు చేరుకోవాలన్నారు.పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.పోలింగ్, కౌంటింగ్ కి సంబందించినరిపోర్ట్ లన్ని నిర్దేశిత సమయంలో ఫార్మాట్ లకు తగ్గట్టుగా టి పోల్ లో సబ్మిట్ చేయాలన్నారు.ఎట్టి పరిస్థితిలో రీ కౌంటింగ్ చేయరాదని, సరియైన పద్ధతిలో కౌంటింగ్ జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీ ఓ,తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్ లు, ఆర్వో లు, పి ఓ లు, ఓపిఓ లు, మైక్రో అబ్సర్వర్ లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి ఆర్ ఓ మంగీ లాల్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.



నగరనిజం

16 మంగళవారం, డిసెంబర్ 2025

# శంషాబాద్‌ను రాజేంద్రనగర్ జోన్‌లో కలపండి

- బీజేపీ నేతల డిమాండ్
- శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో కలపడం పట్ల అభ్యంతరం
- శంషాబాద్ లో వార్డుల సంఖ్య పెంచాలని డిమాండ్
- జీహెచ్ఎంసీ అధికారులకు వినతి పత్రం

**అందజేసిన బీజేపీ నేతల బృందం**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 15 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీ చార్మినార్ జోన్ లో కలుపుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై భారతీయ జనతా పార్టీ నేతలు భగ్గుమన్నారు. శంషాబాద్ ను రాజేంద్రనగర్ జోన్ లో విలీనం చేయడంతో పాటు వార్డుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ జీహెచ్ఎంసీ అధికారులకు సోమవారం నాడు వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీని ప్రభుత్వం ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేసిన విషయం తెలిసిందే. అయితే శంషాబాద్ మున్సిపాలిటీని పక్కనే ఉన్న రాజేంద్రనగర్ లో కాకుండా చార్మినార్ జోన్ లో విలీనం చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ పార్టీ శంషాబాద్ పట్టణ అధ్యక్షుడు దేవేందర్, మండల అధ్యక్షుడు మల్‌రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జిల్లా, మండల స్థాయి సీనియర్ నేతలు చింతల నందకిషోర్ గుప్తా, శ్రీనివాస్ యాదవ్, రాహుల్ అప్ప, రాజిరెడ్డి, జగ్జీవన్ రెడ్డి, కొండ ప్రవీణ్ గౌడ్ (మాజీ కౌన్సిలర్), కొప్పుల ప్రశాంత్,భాస్కర్ రెడ్డి, వినయ్ గౌడ్, రవీందర్, బోజిరెడ్డి, శ్రీనాథ్, నరేందర్, మహిపాల్ రెడ్డి, అశోక్, లింగం, స్వామి, నరేష్, శివ, శ్రీకాంత్ రెడ్డి నేతల బృందం సోమవారం నాడు జీహెచ్ఎంసీ అధికారులను కలుసుకుంది. శంషాబాద్ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ అధికారులకు వినతిపత్రం అందజేశారు .ప్రభుత్వం శంషాబాద్ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తే పక్కనే ఉన్న రాజేంద్రనగర్ జోన్ లో కలపాలి తప్ప ఎక్కడో పాతబస్తీలో ఉండే చార్మినార్ జోన్ లో కలపడం విడ్డూరంగా ఉందని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. అదేవిధంగా శాస్త్రీయత లేకుండా శంషాబాద్ ను రెండు వార్డులుగా విభజించడం విడ్డూరంగా ఉందని బీజేపీ నేతలు మండిపడ్డారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుత జనాభా లెక్కలతో పోల్చి చూస్తే లక్ష ఓటర్లు ఉంటారని అలాంటప్పుడు కేవలం రెండు వార్డులు చేయడం శోచనీయమని వారు అధికారుల ముందు వాపోయారు. జనాభా ప్రాతిపదికన తో పాటు ఓటర్ల సంఖ్య ఆధారంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కనీసం నాలుగు వార్డులను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ అధికారులకు అభ్యంతర పత్రం అందజేశారు. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి శంషాబాద్ మున్సిపాలిటీ విలీనం విషయంలో పునరాలోచన వారు డిమాండ్ చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీని రాజేంద్రనగర్ జోన్ లో కలపడంతో పాటు ఓటర్ల సంఖ్య ఆధారంగా నాలుగు వార్డులు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీజేపీ నేతలు తీవ్రంగా హెచ్చరించారు.



## 'గ్యాస్ పొయ్యి' గుర్తుకు ఓటు వేసి... ఆశీర్వదించండి

- 4వ వార్డును ఆదర్శంగా ప్రగతి పథంలో నడిపిస్తా
- గ్రామ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించడమే తమ లక్ష్యం
- కర్ణంగూడ 4వ వార్డు మెంబర్ అభ్యర్థి యంపల్ల రవీందర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 15 ( నగరనిజం ) :** గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే... గ్రామాన్ని, 4వ వార్డును ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని కర్ణం గూడ గ్రామ 4వ వార్డు మెంబర్ అభ్యర్థి యంపల్ల రవీందర్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కర్ణంగూడ గ్రామంలో ప్రజల మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో 4వ వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 4వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 4వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో 4వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉంటూ సేవలందిస్తానని అన్నారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తామని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని, వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు గ్యాస్ పొయ్యి గుర్తుకు వేసి తనను వార్డు మెంబర్ గా గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. నిస్వార్ధంగా గ్రామ ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కావున మీ అమూల్యమైన ఓటు గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి తమను ఆశీర్వదించాలని కోరారు. నిండూ మనస్సుతో, చల్లని దీవెనలతో ఆదరించి గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు.

## తపాలా కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం

- పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి
- తపాలా కార్యాలయంలో నడుస్తున్న ప్రభుత్వ పథకాలను

**వినియోగించుకోవాలి : ప్రధానోపాధ్యాయురాలు**




**నాంపల్లి,డిసెంబర్ 15,(నగరనిజం):** నాంపల్లిలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు తపాలా కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం తపాలా కార్యలయం అధికారి శివాజీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తపాలా కార్యాలయంలో తీసుకొచ్చిన ప్రభుత్వ పథకాలను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా బ్యాంకింగ్ సేవలు, సుకన్య సమృద్ధి యోజన పథకం, తపాలా కార్యాలయంలో నిర్వహిస్తున్న లైఫ్ ఇన్స్యూరెన్స్ , పొదుపు పథకాలను గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ లో బాగంగా తీసుకొచ్చిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అదే విధంగా తపాలా శాఖ అధికారి తెలిపిన విషయాల పట్ల మీ తల్లిదండ్రులకు కూడా తెలియచేయాలని విదార్థులకు సూచనలు చేశారు. తపాలా కార్యాలయంలో నడుస్తున్న ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.. ముఖ్యం సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి విద్యార్థులకు వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతారం గ్రామ సర్పంచ్‌గా జుట్టు రామస్వామి ఘన విజయం

- 76, ఓట్ల మెజారిటీతో ఆరు మంది

**ప్రత్యర్థులపై గెలుపు**




**చేవెళ్ల ,డిసెంబర్ 15 ,(నగరనిజం) ,:** చేవెళ్ల మండలం అంతారం గ్రామానికి చెందిన జుట్టు రామస్వామి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆరు మంది ప్రత్యర్ధులపై ఘన విజయం సాధించారు. వృత్తిరీత్యా ప్రజాతంత్ర చేవెళ్ల రిపోర్టర్‌గా పనిచేస్తున్న జుట్టు రామస్వామి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి గ్రామానికి సేవ చేయాలనే సుదీర్ఘ లక్ష్యంతో ప్రజల మద్దతు పొందారు. అంతారం గ్రామపంచాయతీ ఎస్సీ రిజర్వ్ కావడంతో ఆయన పోటీకి దిగగా, ప్రజలు విశ్వాసంతో ఆయనకు పట్టం కట్టారు.ఎన్నికల్లో పోటీతత్వం తీవ్రంగా సాగినప్పటికీ, చివరికి జుట్టు రామస్వామి 76 ,ఓట్ల మెజారిటీతో ప్రత్యర్ధులపై విజయం సాధించారు. గ్రామ సమస్యలపై అవగాహన, ప్రజలతో నిత్యం సంబంధం కలిగి ఉండటంతో పాటు నిజాయితీగల సేవా భావమే తన విజయానికి కారణమని ఆయన తెలిపారు.ఈ విజయం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, జుట్టు రామస్వామిని అభినందించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు, మౌలిక వసతుల మెరుగుదల, పేదల సంక్షేమం కోసం ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తానని జుట్టు రామస్వామి ఈ సందర్భంగా తెలిపారు.

## చేగుర్ అయ్యప్ప భక్తుల రామేశ్వరం దర్శించుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి సర్వోత్తమ్ రెడ్డి




**షాద్ నగర్, 15 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులతో అందరూ చల్లగా చూడాలని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి సర్వోత్తమ్ రెడ్డి పాల్గొనగా, ఎం అంజన్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్ చారి, వార్డు నెంబర్ పెబ్బే శేఖర్, బంటారం శ్రీకాంత్ గౌడ్, డ్రైవర్ శ్రీకాంత్, ఎర్రోళ్ల నరసింహ,తో పాటు పలువురు అయ్యప్ప భక్తులు హాజరయ్యారు. భక్తుల సమక్షంలో కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.

## ' గౌను ' గుర్తుకు ఓటు వేసి... ఆశీర్వదించండి

- 1వ వార్డును ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తా
- గ్రామ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించడమే తమ లక్ష్యం
- రంగాపూర్ గ్రామ 1వ వార్డు మెంబర్ అభ్యర్థి

**ఐటికాల దివ్య - గోవర్ధన్ రెడ్డి**




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 15 ( నగరనిజం ) :** గౌను గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే... గ్రామాన్ని, 1వ వార్డును ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని రంగాపూర్ గ్రామ 1వ వార్డు మెంబర్ అభ్యర్థి ఐటికాల దివ్య - గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో ప్రజల మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో 1వ వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 1వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 1వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో 1వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉంటూ సేవలందిస్తానని అన్నారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తామని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని, వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకు వేసి తనను వార్డు మెంబర్ గా గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. నిస్వార్ధంగా గ్రామ ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కావున మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకు ఓటు వేసి తమను ఆశీర్వదించాలని కోరారు. నిండూ మనస్సుతో, చల్లని దీవెనలతో ఆదరించి గెలిపించాలని వార్డు ఓటర్లను వారు కోరారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన పల్లెల ఉదయ్ సన్మానించిన కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్



**షాద్ నగర్, 15 డిసెంబర్ (నగర నిజం) :** కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన పల్లెల ఉదయ్ కుమారుడు అయాన్స్ అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తూరు హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులతో దేవాలయం సందడిగా మారి భక్తి సౌరభాలతో నిండిపోయింది. కార్యక్రమంలో భాగంగా పల్లెల ఉదయ్ భక్తులకు అన్నదాన సేవ అందించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, దాసరి నరసింహ, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి, కొండ రెడ్డి విష్ణుమూర్తి, గోపి, నరసింహ, వడ్ల విఠల చారి, కిషోర్, పిట్టల శేఖర్ గౌడ్, ఎలక్ట్రిషన్ బాలు, జావాజీ వంశీ గౌడ్, మాదారం ఉమేష్ చంద్ర గౌడ్, బైండ్ల శ్రీకాంత్, మాదారం కౌశిక్ గౌడ్, పెండ్యాల అరుణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచులను సన్మానించి వారికి అభివృద్ధిలో అండగా ఉంటాం

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





**షాద్ నగర్, 15 డిసెంబర్ (నగర నిజం) :** గ్రామాభివృద్ధికి ప్రభుత్వ పరంగా, అధికార పార్టీ పరంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అండగా నిలబడతామని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం శంషాబాద్‌లోని తన నివాసంలో కొందుర్గు మండలం తంగేడి పల్లి సర్పంచ్ చందన, వెంకిర్యాల సర్పంచ్ యాదమ్మ, ఆగిర్యాల సర్పంచ్ శేఖర్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గోవర్ధన్ గౌడ్, జంగయ్య, రాజేందర్ గౌడ్‌తో పాటు వివిధ గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో సుమతి, విద్యుత్ ఏడి రవీందర్ నాయక్‌కు ఘన సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్



**షాద్ నగర్, 15 డిసెంబర్ (నగర నిజం) :** గ్రామాభివృద్ధికి అధికారులు పూర్తి సహకారం అందించాలని చాకలిదానిగుట్ట తాండ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ కోరారు. సోమవారం నందిగామ మండలంలోని చాకలిదానిగుట్ట తాండ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ పాలకవర్గంతో కలిసి మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుమతి, విద్యుత్ ఏడి రవీందర్ నాయక్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు అధికారుల సమన్వయం, సహకారం అత్యంత అవసరమని తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధిలో అధికారుల తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముడావత్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు శ్రీను నాయక్, నాగేష్ నాయక్, పి. శంకర్ నాయక్, శాంతి శ్రీను నాయక్, తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్‌పై పోరును ఉధృతం చేద్దాం





- శంషాబాద్ జేఏసీ నేతల పిలుపు
- చార్మినార్ జోన్ వద్దు... శంషాబాద్ జోన్ ముద్దు అని నినదించాలని నిర్ణయం
- గ్రేటర్ పై ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నేడు అంబేద్కర్ చౌరస్తా వద్ద శాంతియుత నిరసన చేపట్టాలని నిర్ణయం
- అన్ని పార్టీలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని జేఏసీ నేతల విజ్ఞప్తి

**రాజేంద్రనగర్,డిసెంబర్ 15 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీని ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా గ్రేటర్ లో విలీనం చేయడంతో పాటు చార్మినార్ జోన్ లో శంషాబాద్ ప్రాంతాన్ని కలపాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోరాటాన్ని ఉధృతం చేద్దామని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. శంషాబాద్ ప్రాంత ప్రజల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న సమస్య అయినందున అన్ని పార్టీలు పోరాటంలో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం నాడు శంషాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా శాంతియుత నిరసన చేపట్టాలని జేఏసీ నేతలు నిర్ణయించారు. చార్మినార్ జోన్ వద్దు... శంషాబాద్ జోన్ ముద్దు అనే నినాదంతో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నేతలు నిర్ణయించారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీని ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేసిన విషయం తెలిసిందే. అయితే శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో కలపడంపై శంషాబాద్ వాసులు భగ్గుమంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనకు సిద్ధం కావాలని జేఏసీ నేతలు నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్బీ నగర్ లో మరో సారి జేఏసీ నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు కొనమొల్ల శ్రీనివాస్, దేవరంపల్లి బుచ్చిరెడ్డి,మంచర్ల మోహన్ రావు (పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు),రాచమల్ల జయసింహ, చిన్న గండు రాజేందర్, రాచమల్ల రమేష్, చిలకమర్రి పనుందాములు, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కత్తుల ప్రణయ్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్, ఎమ్మార్పీఎస్ నేతలు కొత్తూరు రమేష్, మంగలారం రత్నం, చిన్న గండు భాస్కర్, జోసెఫ్, పాండు తదితర స్థానిక నేతలు పాల్గొని ప్రభుత్వం నిర్ణయం పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇష్టారాజ్యంగా శంషాబాద్ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడంతో పాటు చార్మినార్ జోన్ లో కలపడం పట్ల వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శంషాబాద్ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్లో విలీనం చేయడం వల్ల భౌగోళిక సమస్యలతోపాటు పరిపాలనపరంగా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని జేఏసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బలవంత నిర్ణయంతో శంషాబాద్ ప్రజల మనోభావాలను దెబ్బతీయ రాదని వారు ప్రభుత్వానికి సూచించారు. 25 వార్డులు ఉన్న శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు పలు గ్రామపంచాయతీలను సైతం గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పాలనలో ఇప్పటికే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని జేఏసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ లో ప్రస్తుతం కనీసం చెత్త ఎత్తే దిక్కు లేదని, వీధి దీపాలు మార్చే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ ప్రాంత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కావాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నాయకులంతా పార్టీలకు అతీతంగా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా శంషాబాద్ లోని ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రేటర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తలపెట్టిన పోరాటంలో పాల్గొనాలని జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు ఉదయం 10 గంటలకు శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన చేపట్టాలని జేఏసీ నేతలు నిర్ణయించారు. అన్ని రాజకీయ పక్షాలు ఇందులో భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.



# కృష్ణా-గోదావరి ఫ్లేవర్స్ రెస్టారెంట్ ఆవిష్కరణ

- శేరిలింగంపల్లిలో జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం
- యలమంచి ఉదయ్ కిరణ్ కి సన్మానం చేసిన జగదీశ్వర్ గౌడ్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నగర నిజం ప్రతినిధి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల హుడా కాలనీలో కొత్తగా ప్రారంభమైన కృష్ణా గోదావరి ఫ్లేవర్స్ రెస్టారెంట్‌ను కాంగ్రెస్ పార్టీ సెరిలింగంపల్లి ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ జగదీశ్వర్ గౌడ్ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, "కృష్ణా-గోదావరి ప్రాంతపు వంటకాల సుగంధం, రుచులను నగర ప్రజలకు అందించాలనే సంకల్పంతో ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, కుటుంబాలు స్నేహితులతో కలిసి రుచికరమైన వంటకాలను ఆస్వాదించే ప్రదేశంగా ఇది నిలుస్తుంది" అన్నారు. రెస్టారెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ, తాజా పదార్థాలతో, శుభ్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రతి వంటకం ప్రత్యేకతతో సిద్ధం చేయనున్నామని తెలిపారు. ఈ రెస్టారెంట్‌లో కృష్ణా-గోదావరి ప్రాంతానికి చెందిన చేపల కూరలు, ఆవకాయ వంటకాలు, నాన్‌వెజ్ ప్రత్యేకాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, నివాసితులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమం చివరగా జగదీశ్వర్ గౌడ్ సిబ్బందితో కలిసి వంటకాలను రుచి చూశారు.



## ఎమ్మెల్యే కాలే యాదయ్యను కలిసిన నూతన పాలకవర్గం

**చేవెళ్ల, డిసెంబర్ 15 (నగరనిజం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అంతారం గ్రామ నూతన సర్పంచ్ జుట్టు రామస్వామి, నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తనపై ఉంచిన





నమ్మకానికిగ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, త్రాగు నీటి సమస్యల పరిష్కారం, రహదారుల విస్తరణ, పారిశుధ్య కార్యక్రమాల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నూతన పాలకవర్గం పని చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరెందర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ ఆర్ అంజన్న గౌడ్, ఉపసర్పంచ్ వెంకటేశ్ బాబు, చాకలి సుధాకర్, గణపురం నరెందర్, ద్యామరగిద్ద గోపాల్ గౌడ్, ఎండి పాష ఘణపూరం తరూన్, నాగారం ప్రవీణ్ , నడికుడ సంధ్య, దామరగిద్ద క్రిష్ణ గౌడ్, మంగళారం ఆంజనేయులు గౌడ్, మోండి శ్రీనివాస్, గణపురం శ్రీనివాస్, దపాల్గొన్నారు.

## ఢిల్లీలో ఏఐసీసీ నేతలను కలిసిన జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జగన్మోహన్





**రాజేంద్రనగర్,డిసెంబర్ 15 (నగరనిజం ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాచమల్ల జగన్మోహన్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ లో ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజ్ పాల్ గౌతమ్ తో పాటు ఏఐసీసీ ఇంచార్జ్ కొప్పుల రాజును సోమవారం నాడు జగన్మోహన్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు రాజ్ పాల్ గౌతమ్ తో పాటు కొప్పుల రాజును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో తలపెట్టిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకై రెండు రోజుల క్రితం ఢిల్లీ పర్యటనకు వెళ్లారు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాచమల్ల జగన్మోహన్. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ నేతలు రాజ్ పాల్ గౌతమ్, కొప్పుల రాజును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE